TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 261 | మంగళవారం ,మే 27 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

## మనకు హాని కలిగించే చర్యలతోనో సరి





» భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
» పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
» గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్,మే26:** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు.

2లో..

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

» మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
» డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మే26:** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి

వివరాలు 2 లో..




# అందాల పోటీలకు 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి

– కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,మే26:** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు.

మిగతాద్ది 2 లో



# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

» అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
» సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ

**హైదరాబాద్,మే26:** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది.

మిగతాది 2లో

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

» ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
» మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే26** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది..



# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

» ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
» గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
» కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్,మే26:** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు.

2 లో

# కొత్త రేషన్ కార్డులకు మోక్షం

» ఆన్‌లైన్ దరఖాస్తులపై విచారణ
» దశల వారీగా మంజూరు షురూ



**హైదరాబాద్:** నగరంలో కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులకు మోక్షం లభించింది. మీ సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులపై క్షేత్ర స్థాయి విచారణ ప్రారంభమైంది. అర్హులకు కొత్త కార్డులు మంజూరవుతున్నాయి.

# తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్!

– రాహుల్‌తో భేటీ.. మంత్రి వర్గ విస్తరణపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి.



మిగతాది 2లో

# సంపాదకీయం

## కథకు దక్కిన గౌరవం

కన్నడ రచయిత్రి బాను ముష్తాక్ తన 'హార్ట్ ల్యాంప్'(హృదయ దీపం) కథాసంపుటికిగానూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' గెలుచుకోవడం చాలా విధాలుగా ప్రత్యేకమైనది. ఇది కర్ణాటకకే కాదు, దక్షిణ భారతదేశానికే దక్కిన తొలి గౌరవం. బుకర్ చరిత్రలో ఒక కథల సంపుటికి ఈ పురస్కారం దక్కడం ఇదే ప్రథమం. ఇది గెలుచుకున్న అత్యంత ఎక్కువ వయసువాళ్లలో(77) ఆమె ఒకరు (ఫిలిప్ రాత్‌కు ఇచ్చినప్పుడు 78 ఏళ్ళు). ఆంగ్లంలో రాసిన పుస్తకాలకు ఇచ్చే 'బుకర్ ప్రైజ్'ను కొంతమంది భారతీయ, భారత సంతతి రచయితలు ఇంతకుముందు గెలుచుకున్నారుబీ వాటి గొప్పతనం వాటిదే! కానీ ఆంగ్లంలో రాయనక్కర్లేకుండా తమకు చేరువైన భాషలో రాస్తూనే అంతర్జాతీయ ఖ్యాతి పొందవచ్చని ఈ గౌరవం చెబుతోంది. భిన్న భారతీయ భాషల్లో వస్తున్న శ్రేష్ఠమైన సాహిత్యాన్ని ఆంగ్ల ప్రపంచపు గుమ్మంలోకి ప్రవేశపెట్టే చొరవ చూపేలా ఈ విజయం ప్రచురణకర్తలకు ప్రేరణనిస్తోంది. గట్టిగా ఆంగ్ల భాష తలుపు కొట్టగలిగితే, ఇతర భాషల కిటికీలు వాటికవే తెరుచుకుంటాయి. రచయిత్రి, పాత్రికేయురాలు, సామాజిక కార్యకర్త, న్యాయవాది అయిన బాను ముష్తాక్ ఆరు కథా సంపుటాలు, ఒక వ్యాసాల సంకలనం, ఒక కవిత్వ సంపుటి, ఒక నవల వెలువరించారు. పురుషాధిపత్య సమాజంలో ముస్లిం మహిళల జీవన వ్యథలను ఆమె చిత్రించారు. ఆమె పాత్రలు కన్నడ, దక్కనీ ఉర్దూ, అరబిక్ మాట్లాడుతాయి. 1990%–%2023 మధ్యకాలంలో ఆమె రాసిన 50కి పైగా కథల్లోంచి 12 కథలను కూర్చడంతోపాటు, వాటిని ఆంగ్లంలోకి అనువదించిన దీపా భాస్తి ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గెలుచుకున్న తొలి భారతీయ అనువాదకురాలు అయ్యారు. "మహిళ రాసి, మహిళ సంపాదకత్వం వహించి, మహిళ అనువదించిన పుస్తకం హార్ట్ ల్యాంప్" అన్నారు బెంగాలీ అనువాదకుడు అరుణవ సిన్హా. ఈ పురస్కారాన్ని 2022లో తొలిసారిగా ఇండియా నుండి హిందీ రచయిత్రి గీతాంజలిశ్రీ గెలుచుకోవడానికి కారణమైన అనువాదకురాలు డైసీ రాక్‌వెల్ ఒక అమెరికన్ అని తెలిసిందే! అవార్డు కింద నగదుగా ఇచ్చే యాభై వేల పౌండ్లను నియమాల మేరకు బాను, దీపా సమానంగా పంచుకుంటారు. భారతీయ భాషల్లోని మంచి సాహిత్యాన్ని మరో దరికి చేర్చాలన్న అనువాదకుల పూనికకు ఇది గట్టి ప్రోత్సాహం కాగలదు. 1970%–%80ల్లో కర్ణాటకలో మొదలైన బండాయ సాహిత్యోద్యమం దళితులు, ముస్లింలు తమ కథలను తామే రాసుకునే ప్రేరణనిచ్చింది. మంచి ముస్లిం బాలికలు ఉర్దూలో ఖురాన్ చదవగలిగితే చాలు అనే సామాజిక వాతావరణంలో తొలుత ఉర్దూలో చదవడం ప్రారంభించి, తండ్రి (ఎస్.ఎ.రహమాన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్) ప్రోద్బలంతో కన్నడ మాధ్యమంలోకి మారిన బాను ఆ భాషనే తన రచనా వాహికగా ఎంచుకున్నారు. "నాకు అక్షరాలు వచ్చినప్పటి నుంచీ రాయడం మొదలుపెట్టాను" అంటారామె. రష్యన్ రచయిత ఫ్యోదర్ దోస్తోవ్‌స్కీ, కన్నడ రచయిత దేవనూర్ మహదేవను అభిమానించే ఆమె 'నాను అపరాధియే?' పేరుతో తొలి కథ రాశారు. తన స్నేహితురాళ్లు చిన్ననాటనే పెళ్లిళ్లు చేసుకుని జీవితంలో నిలిచిపోతున్నా ఆమె ఆగకుండా పైచదువులకు వెళ్లారు. సినిమాకు వెళ్లడం మీద ఒక ముస్లిం యువతిని అడ్డుకున్న ఉదంతం గురించి ఆమె రాసిన తొలి వ్యాసం చర్చనీయాంశం కావడంతో పాటు ఆమెను 'లంకేశ్ పత్రికే' జర్నలిస్టుగా మార్చింది. 26 ఏళ్ల వయసులో ప్రేమ వివాహం చేసుకున్నప్పటికీ, వివాహానంతరం బురఖా ధరించాలనీ, ఇంటి పనులకే పరిమితం కావాలనీ అత్తవారింటి నుంచి ఒత్తిడి వచ్చింది. చేస్తున్న హైస్కూల్ టీచర్ ఉద్యోగం మానాల్సి వచ్చింది. ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి కలిగాక ఒక దశలో నిరాశా నిస్పృహలతో వైట్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోబోయారు. మూడేళ్ల పాపను ఆమె కాళ్ల దగ్గర పెట్టి, అలా చేయొద్దంటూ ఆమె భర్త ముష్తాక్ మొహియుద్దీన్ ఆమెను హత్తుకున్నారు. అప్పట్నించీ ఆమెకు అన్నింటా అండగా నిలిచారు. స్త్రీల వేదన, నిస్సహాయత తన మీద లోతైన ప్రభావం చూపి, రాయక తప్పని స్థితిని కల్పించాయంటారు బాను. "నువ్వు ఈ ప్రపంచాన్ని మళ్లీ నిర్మించదలిస్తే, మగవాళ్లనూ ఆడవాళ్లనూ సృష్టించదలిస్తే అనుభవం లేని కుమ్మరిగా ఉండకు. ప్రభూ! ఈ భూమ్మీదకు ఒక్కసారి ఆడదానిగా రా!" అని అడుగుతుంది 'ఓ దేవుడా! ఒక్కసారి ఆడదానిగా ఉండు' కథ. "మతం, సమాజం, రాజకీయాలు స్త్రీల నుంచి ప్రశ్నించకూడని విధేయతను డిమాండ్ చేస్తాయి. ఈ క్రమంలో అమానవీయ క్రూరత్వాన్ని మోపుతాయి" అంటారామె. మసీదుల్లో స్త్రీలకు ప్రార్థించే హక్కు ఉండాలంటారు ఈ 'ఫైర్‌బ్రాండ్'. సొంత సమాజం మీద ఉమ్మివేయడం ద్వారా బయట జేజేలు కొట్టించుకుంటోందన్న నిందలు మోశారు. ఒక దశలో ఆమె మీద కత్తిదాడి యత్నం జరిగింది. అయితే దాడి చేసిన వ్యక్తిని ఆమె క్షమించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యురాలిగా రెండుసార్లు ఎన్నికయ్యారు. 'మన ముక్కులు కోపిస్తుంది' అని ఆమె తండ్రితో ఆమె కుటుంబ సభ్యులు సరదాగా అనేవాళ్లట. బదులుగా ఇప్పుడు అందరిలోనూ వాళ్లంతా ముఖాలు ఎత్తి నిలబడేలా చేయగలిగారు. ఇంతటి ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడాన్ని 'ఒక్క ఆకాశాన్ని వెయ్యి మిణుగురులు వెలిగించినట్టుగా' ఆమె అనుభూతి చెందారు. 'ప్రతీ గొంతుకనూ వినే, ప్రతీ కథకూ మన్నన దక్కే, ప్రతీ మనిషీ మరొకరికి చెందే ప్రపంచాన్ని సృష్టించాలి' అని తన పురస్కార అంగీకారోపన్యాసంలో కోరారు. అదే నిజమైతే, మిణుగురులు ఆకాశాన్ని వెలిగించే అనుభూతి ప్రతి ఒక్కరికీ సాక్షాత్కరిస్తుంది.

## అందాల పోటీలకు 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి

మొదటిపేజీ తరువాయి

జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ– కోసం రూ.4 వేల కోట్లు– ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు– ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు–కుని గుర్తించుకుంటు–న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు– పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ వస్తే కరెంట్

## ఉండదని కెసిఆర్ అన్నారు

మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు–ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

మొదటిపేజీ తరువాయి

2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు– రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్–అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్–దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు–, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు– చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్–అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ– పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు. అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

మొదటిపేజీ తరువాయి

కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు–గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## ఉప ఎన్నికలు వస్తే

## గద్వాల్‌లో మనదే విజయం

మొదటిపేజీ తరువాయి

ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు– పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కొత్త రేషన్ కార్డులకు మోక్షం

మొదటిపేజీ తరువాయి

పౌరసరఫరాల శాఖ ఇప్పటికే విచారణ పూర్తి చేసి కొందరికి కార్డులు మంజూరు చేయగా.. మరికొందరికి తిరస్కరించింది. ఇంకొన్ని దరఖాస్తులపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 24వ తేదీ వరకు మంజూరైన కొత్త కార్డులకు రేషన్ కోటా కేటాయించింది. దశలవారీగా విచారణ చేస్తూ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు.

**భారీగా దరఖాస్తులు..**

గ్రేటర్ పర్యిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో సుమారు రెండు లక్షల కుటుంబాల వరకు కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పదేళ్లలో పెద్దగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొత్త కార్డుల కోసం తాకిడి పెరిగినట్లయింది.

**పెళ్లి చేసుకొని అత్తగారింటికి వచ్చిన**

కోడళ్లు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారంతా ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం సమగ్ర సర్వే ద్వారా గ్రేటర్‌లో మొత్తం 22 లక్షల కుటుంబాల వివరాలు సేకరించి, నమోదు చేసినట్లు అంచనా. మెజారిటీ దరఖాస్తుల్లో తమకు రేషన్‌కార్డు లేదని, కొత్త రేషన్ కార్డు కావాలని జనం కోరారు. అవన్నీ పరిశీలించిన తర్వాత అర్హుల లెక్క 83,285గా తేలింది. ఎన్నికల కోడ్ ఇతరత్రా కారణాలతో అది పెండింగ్‌లో పడిపోయింది. గత నెలలో ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానించడంతో పేద కుటుంబాలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నాయి. వాటిపై విచారణ నిర్వహిస్తూ కొత్త కార్డులు మంజూరు చేస్తోంది.

## తెలంగాణలో కేబినెట్

## విస్తరణకు ముహూర్తం ఫిక్స్!

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీ ఉండగా.. ఐదుగురిని భర్తీ చేస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా.. బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఎస్సీ కోటాలో వివేక్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్టీ కోటాలో రామచంద్రనాయక్, బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఈ అంశంపై రాహుల్‌తో కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా చర్చించారన్నారు. కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం. రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు, జై భీమ్ జై సంవిధాన తదితర అంశాలపై చర్చించానని మహేష్ గౌడ్ తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కేసీ వేణుగోపాల్, మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిసానని.. తెలంగాణ రాష్ట్ర అంశాలను రాహుల్ గాంధీకి వివరించానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరగా క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేయాలని రాహుల్ గాంధీని కోరా.. త్వరగా చేస్తామని చెప్పారు. ఇవాళ, రేపటిలోగా పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే ఒకటి రెండు, సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి తెలిపాం. తెలంగాణ క్యాబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని అధిష్టానాన్ని కోరాం" అని మహేష్ గౌడ్ వెల్లడించారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

మొదటిపేజీ తరువాయి

అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి చేయాలి

**- ఇందూరు అక్షర లక్ష్మి' యాప్ ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి**

**- రాష్ట్రంలోనే తొలిసారిగా యాప్ రూపకల్పన**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
నిజామాబాద్ ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి' పేరుతో రూపొందించిన యాప్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా యాప్ ను రూపొందించడం పట్ల కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో సుమారు 3.40 లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ద్వారా సీ.సీలు, వీ.ఓ.ఏ ల సహాయంతో ప్రతి ఎస్.హెచ్.జీ సభ్యురాలి విద్యా సంబంధిత వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి లోపు చదువుకున్న వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో మహిళల అక్షరాస్యత 55 శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళా అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చి నెలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, ఏ.పీ.డీ రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్ రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వేసవి దిక్కులకు అనుకూలంగా ముసురు వర్షాలు





**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
నారాయణపేట జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వేసవిలో దుక్కి దున్నే రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు, అయితే కొన్ని సెంటర్లలో వరి కొనుగోలు కేంద్రాల దగ్గర వరి ధాన్యం తడసి ఇబ్బందులు పడుతున్న రైతులు మినహా మిగితా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, ఈ వర్షాలతో కొన్ని చోట్ల 25 నుంచి 30 సెంటీమీటర్ల లోతు భూమి తడసి నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు, అయితే రైతులు చెత్త మరియు పత్తి కట్టెలు యొక్క చెత్తాచెదారం తొలగించి వేసవి దిక్కులు దున్నుకోవాలని దీని వలన భూమి నీటి నిల్వ సామర్థ్యం పెరిగి వర్షాలు పడినప్పుడువర్షం నీరు భూమిలో ఇంకి పంట బెట్ట తట్టుకుంటుందని, తర్వాత కొద్దిపాటి వర్షాలు పడితే జొన్న, లేదా మొక్కజొన్న, కంది,పెసర,మరియు వి త్తుకోవాలని మరియు నత్రజని స్థిరకరించే జీవన ఎరువులను మట్టిలో వేయాలని మరియు ప్రభుత్వం అందించే జీలుగ, జనుము,విత్తనాలను చల్లి భూమిలో కలియదున్న కోవాలని సూచిస్తున్నారు, విత్తనాలు వేయవద్దని విత్తనాలు వేయుటకు ఇంకా 20 నుంచి 30 రోజుల కాలం ఉంది కావున రైతులు తొందరపడి విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయ శాఖ అధికారలు తెలిపారు

# విత్తనాలు ఫెర్టిలైజర్స్ కొనుగోలుపై అవగాహన కార్యక్రమం



**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోసిగి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో విత్తనాల కొనుగోలు మరియు ఫెర్టిలైజర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, మరియు గ్రామలలో వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంలో, రైతులు విత్తనాల కొనుగోళ్లలో కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు మంచి దిగుబడి కోసం నాణ్యమైన విత్తనాల ఎంపిక చాలా కీలకమని తెలిపారు.ఈ సమావేశంలో అధికారులు రైతులకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది, రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని. సర్టిఫైడ్ విత్తనాలపై మాత్రమే ఆధారపడాలని,విత్తన ప్యాకెట్పై తయారీ తేదీ, గడువు తేదీ, జెర్మినేషన్ శాతం, శుద్ధత శాతం, బ్యాచ్ నంబర్, సంస్థ పేరు వంటి వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని,మార్కెట్లో తక్కువ ధరలకు లభించే విత్తనాలు నకిలీ అయి ఉండే అవకాశ ముండ డంతో, అలాంటి వాటిని కొనుగోలు చేయకుండా, ఎల్లప్పు డూ ప్రభుత్వ అనుమతితో పనిచేసే సర్టిఫైడ్ డీలర్ల వద్ద నుండే బిల్తో కూడిన విత్తనాలను కొనుగోలు చేయాలని, రైతులు తమ నేల స్వభావానికి అనుగుణంగా, నీటి వసతి ఆధారంగా విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, సమాచారా న్ని స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారుల సలహాలను అనుసరించి పొందవచ్చని ఏవైనా నకిలీ విత్తనాలు లేదా అనుమానాస్పద అంశాలు కనిపించిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులకు తెలియజేయాలనికోరారు. మరియు కోస్గి మండలం లోని వివిధ ఫెర్టిలైజర్ షాపులలో తనికిలు నిర్వహించారు, రైతులకు ఏమైనా సమాచారం కావాలంటే వ్యవసాయ అధికారులకు ఫోన్ చేయాలని తెలిపారు,వ్యవసాయ శాఖ, కోస్గి వారి ఫోన్. నంబర్లు రామ కృష్ణ ఏవో: 8977751564, వినోద్ ఏఈవో: 63058 41132,అజయ్ ఏఈవో : 63058 28192.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈవో వినోద్ మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

**- రైతన్నల బాధలు ప్రభుత్వానికి పట్టవా**


**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. మొలకెత్తిన ధాన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు, రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ.. రైతన్నల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఇంకా 3లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీశ్ రెడ్డి, శంకర రెడ్డి, నాయిడి రాజన్న, బొబ్బిలి వేణుగోపాల్, అమందు విజయ్ కృష్ణ, శివునూరి భాస్కర్, శ్రీధర్ గుప్తా, మఠం పవన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# తెల్లవారు జామున చైన్ స్నాచింగ్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
నిజామాబాద్ నగరంలోని సాయి నగర్ లో సోమవారం తెల్లవారు జామున చైన్ స్నాచింగ్ జరిగింది. అదే ప్రాంతానికి చెందిన మాదవి రోజు లాగే సోమవారం తెల్లవారు జామున భర్త రాధాకృష్ణ తో కలసి వాకింగ్ కోసం వెళ్ళింది విశ్వ వికాస్ స్కూల్ వద్ద ఇద్దరు యువకులు నెంబర్ ప్లేట్ లేని బైక్ మీద వేగంగా వచ్చి మాదవి మెడలో నుంచి పుస్తెల తాడు ను లాగారు కానీ సగభాగంమే తెగింది మిగితా సగం ఆమె మెడలోని ఉండిపోయింది.దీనితో ఆమె గట్టిగా కేకలు వేయడంతో వారు బైకు మీద పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చారు చైన్ స్నాచర్ల కోసం గాలించారు బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

**- సోమవారం భక్తులకు గంపలమ్మ రూపంలో దర్శనం ఇచ్చిన గంగమ్మ తల్లి**



**వినపాక (మన వెలుగు) మే 26 :**
ప్రతినిధి మండల కేంద్రంలోని చింతలచెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. నూతనంగా నిర్వహించిన గంగమ్మ ఆలయంలో గురువారం గంగమ్మ, పోతురాజు విగ్రహాలను ప్రతిష్టించారు. గంగమ్మ , తిరుమల వేంకటేశుడికి చెల్లెలు అని ప్రతీతి. సోమవారం ఉదయం నుంచే భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడంతో జాతర సందడిగా మారింది. యాదవులు గ్రామదేవత గంగమ్మ జాతర వైభవంగా సాగుతోంది. జాతరలో భాగంగా మూడో రోజు గంపలమ్మతల్లి రూపంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండాకుటుంబ సమేతంగా జాతరకు తరలిరాగా, యాదవ సోదరులు డప్పు వాయిద్యాలతో కాళ్లకు గజ్జెలు కట్టి ఊరేగుతూ సందడిచేశారు. పెద్దఎత్తున మహిళలు ఆదివారం రాత్రి గంపలు ఎత్తుకొని గంగమ్మతల్లి దేవతకు గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారులి. లిఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతల వెంకటేశ్వర్లు, నీలారపు రమేష్, కసర బోయిన వీరన్న, భూతం వెంకటేశ్వర్లు, మద్ది పెద్దిరాజు, బొల్లం ఐలయ్య, భూతం వెంకన్న, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, నక్కనబో యిన పాపారావు,గౌని ఐలయ్య, దగ్గుల మహేష్, కసన బోయిన రాములు, నక్కన బోయిన నరేష్ నూకల వేణు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన కలెక్టర్

- సద్వినియోగం చేసుకోవాలని హితవు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్స్డ్ సర్వేయర్లకు సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమిం చేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన 300 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన 5, 7, 8 సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో






పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్స్డ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్స్డ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించ నుందని, దీని కోసం కూడా లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్స్డ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్స్డ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్స్డ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇన్స్పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దొరేపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఆవిష్కరణ



**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గ మద్దూరు మండలం దొరపల్లిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ చారి ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు, ఈ సందర్భంగా రామకృష్ణ చారి మాట్లాడుతూ మా నాయ కుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఏనుముల తిరుపతి రెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిల సహకారంతో కొడంగల్ తాలూకాలో ప్రతి పల్లెటూ ర్లో విద్యుత్ కాంతులతో ఐమాక్స్ లైట్స్ మంజూరు చేయడం అదృష్టం గా భావిస్తున్నామని అన్నారు.అందులో బాగంగా మద్దూరు మండలం దోరేపల్లి గ్రామం లో గురు మందిరం మరియు ఎస్ సి కాలనీ (దొరేసభ్ దర్గా) దగ్గర ఐమాక్స్ లైట్స్ గ్రామస్తుల సమక్షం లో ప్రారంభించటం జరిగిందని.ఈ సందర్భంగా దోరేపల్లి గ్రామస్తులు అధికారులకు నాయకు లకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు కనకప్పా, మౌలాలి, మల్లేష్, బసంత్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గోనటం జరిగింది.

# చిన్న క్రాంతి కాలనీలో ఊపందుకున్న కాలనీ ఎన్నికల ప్రచారం

- బాపురాజు ప్యానెల్ విస్తృతప్రచారం



**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) మే 26 :** జూన్ 01వ తేదీ ఆదివారం జరుగునున్న చిన్నక్రాంతి కాలనీ ఎన్నికలలో తలపడుతున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్లు ఖరారైన అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బాపురాజు ప్యానెల్ తరుపున కాలనీ వాసులు ఎన్నికల ప్రచారం లో తాము చేయబోయే అభివృద్ధి కాలనీ వాసులకు వివరిస్తున్నారు. కాలనీలో ఉన్న ప్రధానమైన సమస్యలు తీర్చే దిశగా కృషి చేసి, నాయకులపై వత్తిడి తెచ్చి పనులు పూర్తి చేస్తామని బాపు రాజు ప్యానల్ సభ్యులు తెలిపారు. కాబట్టి కాలనీ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తులను గెలిపించాలని కోరారు.

# గురుకుల కళాశాలల మూసివేత విరమించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కి పి డి ఎస్ యు వినతి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** రాష్ట్రవ్యాప్తంగా బాల,బాలికల 12 ఇంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు మూసివేతను విరమిం చుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, 1985 సంవత్సరం నుండి నేటి వరకు ఇంగ్లీష్ మీడియం లో దళిత విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎన్నో అవకాశాలు అందిం చడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ హయాంలో 12 సాంఘిక సంక్షేమ బాల, బాలికల గురుకుల కళాశాల ఇంటర్ విద్యను దళిత విద్యార్థులకు దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఈ 12 గురుకులాలలో నాలుగు




బాలురకు సంబంధించినవి ఎనిమిది బాలికలకు సంబం ధించిన గురుకులాలు ఉన్నాయన్నారు. 12 గురుకులాలు మూసివేత వలన ఒక్కో గురుకులంలో 160 మంది చొప్పున విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థులు తమ విద్యను దూరం చేసుకుని అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో దాదాపు 200 ఉద్యోగాలు నిరుద్యోగులకు దూరమయ్యే అవకాశం ఉందని, ఈ విధంగా దళిత విద్యార్థులకు న్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం సిగ్గుచేటన్నారు. ఇదేనా తెలంగాణ దళిత విద్యార్థులు కలలుగన్న విద్యను దూరం చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. వెంటనే గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన కళాశాల మూసివేత విరమించుకుని రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది నియమించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సృజన్, నాగేష్,సంతోష్, సాయి లతో తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జైలు శిక్ష




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** నిజామాబాద్ నగరంలోని 1వ టౌన్ పరిధిలో మధ్య రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని వీక్లీ బజార్ లోని రెయిన్ బో బార్ యజమాని చింతకాయల రాజేందర్, బోదన్ రోడ్డులోని వైష్ణవి టిఫిన్ సెంటర్ యజమాని గుండె రాజు రాత్రి సమయంలో నిర్ణీత సమయం తర్వాత కూడా తమ వ్యాపారాలు కొనసాగిం చారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరిచారు. జడ్జి వీరికి ఒక రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల నిమిత్తం వీరిని జైలుకు తరలించారు.

## డిచ్ పల్లి మండల కేంద్రనికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు





- ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం స్థలం పరిశీలించిన
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి మనవెలుగు మే 26 :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండల కేంద్రనికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో సోమవారం డిచ్ పల్లి,నడిపల్లి శివారులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం కోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అన్ని రకాలుగా, అన్ని వసతులు ఉండేటట్టు డిచ్ పల్లి, నడపల్లి శివారులో స్థలాన్ని పరిశీలించడం జరిగింది. భవిష్యత్తులో డిగ్రీ విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేటట్టు భూమి, స్థలం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవోకు, డిచ్పల్లి తహసిల్దార్ కు సూచించారు. డిచ్పల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కు సుమారు 6 ఎకరాలు భూమి ఉందని ఆర్డిఓ ఎమ్మెల్యేకు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే వెంట నిజామా బాద్ డివిజన్ ఆర్డిఓ, డిచ్పల్లి తహసిల్దార్ సతీష్ రెడ్డి,ఆర్ ఐ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎంపీపీ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు వాసు బాబు, శామ్సన్ , ధర్మ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన ఒకరి రిమాండ్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** నిజామాబాద్ నగరంలోని మూడో టన్ పరిధిలో పోలీస్ల విధులకు ఆటంకం కలిగించిన ఒకరిని సోమవారం రిమాండ్ కు పంపించినట్లు పోలీసులు తెలిపారు. కంఠేశ్వర్ మీసేవ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో భాగంగా విధులు నిర్వహిస్తున్నారు. చీలం గౌతం రెడ్డి అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడుపుతున్నాడు. ఇది గమనించిన ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించేందుకు ప్రయత్నించారు. కానీ అతను పోలీసులకు సహకరించకుండా పోలీసులపై దాడి చేసి వారి విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో గౌతంరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం కోర్టు ముందు హాజరుపరిచారు. మెజిస్ట్రేట్ నిందితునికి జైలు శిక్ష విధించారు. దీంతో నిందితున్ని రిమాండ్ కు తరలించారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల నేషనల్ మార్ట్ వెనుకాల శ్రీ చైతన్య (సీబీఎస్ఈ) పేరుతో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ ముందట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన




కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే సిబిఎస్సి పేరుతోటి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ లక్ష రూపాయల నుండి 1,50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. దాంతోపాటు 2025 బి26 సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖ నుండి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి అడ్మిషన్లు నిర్వహించారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థ చర్యలు తీసుకోకుండా యజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ బిల్డింగ్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా నాయకులు కుషాల్, కార్తీక్, నవీన్ కృష్ణ ,ప్రదీప్, టోకు, మైపాల్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలతో వ్యవసాయ భూమిలో అధిక దిగుబడి

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :** వరి సాగు చేసే నేలలలో జీలుగు విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి రాబట్ట వచ్చునని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,అన్నారు మండల కేంద్రంలోనీ ఆగ్రో రైతు సేవ కేంద్రంలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు




మాట్లాడుతూ పచ్చి రొట్టె ను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరి సాగు కన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో చిన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు నూకల రాజేందర్ రెడ్డి,రంజిత్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలు ప్రారంభం కాకముందే..! ఎంఈఓ తో ఒప్పందాలు కుదుర్చుకున్న పరిగి లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు..!

**ప్రవేట్ పాఠశాలల లో బుక్స్, డ్రెస్సులు, నోట్స్ అమ్ము కోవడానికి ఎంఈఓ తో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు!**

**గుట్టుచప్పుడు కాకుండా విద్యార్థులకు అందించేందుకు సిద్ధమైన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు**

**బుక్కులు నోట్స్ డ్రస్సులు అమ్ముతున్నట్లు మాకు దరఖాస్తులు వచ్చినా మేము అక్కడికి వచ్చిన నామ మాత్రంగా మీపై ఆగ్రహం వ్యక్తం చేస్తాం..తూతు మాత్రంగా చర్యలు తీసుకుంటాం అంటూ రహస్య ఒప్పందాలు**

**గతంలో ప్రవేట్ పాఠశాల దగ్గర ఆందోళన జరుగుతున్న అధికారుల అక్కడికి వచ్చారు వెళ్లారు చర్యలు ఎక్కడ..?**

**ప్రభుత్వ విద్యాధికారులు పూర్తిస్థాయిలో ప్రవేట్ యాజమాన్యాలకు సహకారం అందించడం వలన రెచ్చిపోతున్న ప్రవేట్ పాఠశాలు**



పరిగిలో ప్రభుత్వ విద్యాధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్లనే ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉన్న అడుగున పడుతున్నాయి. ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ అధికారుల సహాయ సహకారులతో రెచ్చి పోతున్నాయి. ప్రవేట్ పాఠశాలలకు తీసిపోకుండా నేడు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్లనే పరిగి మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకుండా ప్రవేట్ పాఠశాలలకు వెళుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇది వాస్తవం కాదా! ఒక్కసారి మండలంలో పనిచేసే విద్యార్థి ఆలోచించవలసిన అవసరం లేదా? ప్రభుత్వపరంగా ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధి పదంలో వాటిని సమర్థవంతంగా నడిపించవలసిన గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయవలసిన విద్య అధికారులు ఎక్కడ కృషి చేస్తున్నారు. వీరు ప్రభుత్వ పాఠశాల కొరక లేక ప్రవేట్ పాఠశాల కొరక! అనేది ఆలోచించవలసిన విషయం! ఒకసారి ఆలోచించండి ఒక మండల విద్యాధికారి ఎమ్మార్పీలు ఒక సిస్టం ఉండి ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం అవుతున్నాయి. ప్రవేట్ పాఠశాల విషయానికొస్తే ఒక యాజమాన్యం మాత్రమే వీటన్నిటిని దాటేసి ఒక అడుగు ముందుకు వేసి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థినీ విద్యార్థులను వారి పాఠశాలల్లో చేర్చుకోవడం దగ్గర నుంచి విద్యార్థుల తల్లిదండ్రులను చెవులు పిండి ఫీజులు వసూలు చేసే వరకు ముందంజలో వెళుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఫీజుల విషయంలో ప్రవేట్ పాఠశాలలో ఎక్కడ కూడా ఆచరణలో పెట్టడం లేదు! ఈ విషయం మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారికి తెలియదా? మరి తెలిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు! అసలు అధికారులు ప్రభుత్వ పాఠశాల కొరకు పని చేస్తున్నారా! లేదా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సపోర్ట్ చేసేందుకు విధులు నిర్వహిస్తున్నారా! అధికారులు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన ఉంది. పరిగిలో బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రైవేట్ పాఠశాలల్లో నడుస్తున్నాయి. ఉదయం సాయంత్రం మధ్యాహ్నం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల దగ్గరికి వచ్చినప్పుడు వాహనాలు ఆపడానికి విద్యార్థులను తీసుకెళ్లడానికి తీసుకురావడానికి ప్రధాన జాతీయ రహదారిపై ఎంత ఇబ్బంది జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇది మండల విద్యాధికారికి తెలియదా! జాతీయ రహదారి కావున నిరంతరం వాహనాలు నడుస్తుంటాయి. మరి వాహనాల ఆరన్లతో రహదారి ప్రాంతం చప్పుడు మయంగా ఉంటుంది. విద్యార్థులకు ఇది డిస్టర్బ్ జరగడం లేదా? ఈ విషయం ఎందుకు ఆలోచించడం లేదు. అధికారులు చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు. పరిగిలో ప్రధానంగా ఒక ప్రైవేట్ పాఠశాలలో ఎక్కడ లేని విధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ విషయం ఎంఈఓ కార్యాలయంలో స్వయంగా అర్జీలు సైతం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి రోడ్డుపైన పలు సంఘాలు రాస్తారోకోలు ధర్నాలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరి ఈ విషయంలో చర్యలు తీసుకునే అధికారులు ఎవరు? 8000 వేలు నుంచి 10000 వేలు ఫీజులు తీసుకోవలసి ఉండగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం. కానీ ఆ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం 20 నుంచి 28 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. మా పాఠశాలకు పరిధిలో ఉన్న వేరే పాఠశాలలకు చాలా తేడా ఉంది మేం చెప్పే విద్య వేరే విధంగా ఉంటుంది అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు విద్యార్థులు పాఠశాలకు వస్తే రాత్రి 8 గంటల వరకు ఒకటి రెండు పాఠశాలలు విద్యార్థులను వదులుతున్నారు. అసలు విద్యార్థులను పాఠశాలలో ప్రైవేట్ అయిన ప్రభుత్వ పాఠశాల అయినా ఎన్ని గంటలు చదవవలసి ఉంటుంది. మరి ఇక్కడ జరుగుతున్నది ఏమిటి? ఒకే పాఠశాల విద్యార్థులను ఏ బీసీ గ్రూపులుగా విభజించి ఏ గ్రూపుకు ఒక ఫీజు బి గ్రూప్ కు ఒక ఫీజు సి గ్రూపుకు ఒక ఫీజు ఏర్పాటు చేసి ఏ గ్రూపు విద్యార్థులను వేరే క్లాసులో కూర్చోబెట్టి విద్యను అందించడం బి గ్రూపు విద్యార్థులను మరో క్లాస్ లో కూర్చోబెట్టి విద్యను అందించడం సి గ్రూపు విద్యార్థులను ఒక గ్రూపులో ఉంచి విద్యను అందించడం పట్ల విద్యార్థులలో తారతమ్యాలు వస్తున్నాయి. 28 వేల ఫీజు కట్టిన విద్యార్థిని విద్యార్థులకు ఏ గ్రూప్ గాను 20,000 కట్టిన విద్యార్థులకు ఈ గ్రూపు గాను పదివేల రూపాయలు కట్టిన విద్యార్థులకు సి గ్రూపు గాను విభజించడం వలన. మా అమ్మానాన్నలు 28000 కడితే మేము ఏ గ్రూపులో ఉండి చదువుకునే వారిని కదా క్లాసు ఒకటే అయిన గ్రూపుగా విభజించి విద్యను అందిస్తున్నారు. మాకు ఆ విద్య అందడం లేదు అంటూ విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఒకే తరగతి అన్నప్పుడు ఒకే విధంగా విద్యను అందించాలి కానీ అలా కాకుండా ఈ విధంగా విద్య అందించడం ఏమిటి? ఈ విషయంలో గత సంవత్సరం మరి మండల విద్యాధికారికి తెలియదా! తెలిస్తే ఏం చర్యలు తీసుకున్నారు. ఇది నిజం కాదా! ఎదపై చెయ్యి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోండి! ఒకే పాఠశాల ఒకే తరగతి గది కానీ సెక్షన్ల పేరిట విద్యార్థులను విభజించి విద్యను అందించడం ఎంతవరకు న్యాయం! ఒకే తరగతిలో చదువుతున్న విద్యార్థులు పేద ధనిక అని తారతమ్యాలు తీసుకు వస్తున్న పాఠశాల యాజమాన్యాలపై జిల్లా విద్యాధికారులు కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని విషయం తెలిసిన పలువురు ప్రముఖులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. వీరిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసారి అయినా కనీసం పరిగి ఎంఈఓ చర్యలు తీసుకుంటారా లేదా! చర్యలు తీసుకోకపోతే విద్యార్థుల మధ్య తారతరాలు పెరిగే అవకాశం ఉంది. 28,000 చెల్లించలేని విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది మండల విద్యాధికారి కచ్చితంగా చర్యలు తీసుకోవాలని లేదు అంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విద్యా సంస్థ గుర్తింపు రద్దు చేసేంతవరకు పోరాడుతామని పలు

## ఆస్పత్రిలలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త బృందం తనిఖీలు






**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
ఇటీవలి కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల పట్ల హాస్పిటళ్లలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త బృందం తనిఖీలు చేపట్టింది. పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖలు సోమవారం ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు చేపట్టాయి. ప్రుడెన్స్ హాస్పిటల్, తక్ష్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ లో బృందం ప్రతి హాస్పిటల్ లో చెక్ లీస్ట్ ఆధారంగా పరిశీలనలు జరిపింది. తనిఖీల్లో కొన్ని లోపాలుగుర్తించబడ్డాయి. ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్కమణ మార్గాల నిర్దిష్టత, సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నట్టు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. నగర సిఐ శ్రీనివాస్ రాజు, అగ్నిమాపకశాఖ అధికారి పరమేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డియంహెచ్ ఓ డాక్టర్ అంజన లు తనిఖీలు నిర్వహించారు.

## టీయుసీఐ ఆహ్వాన సంఘం కరపత్రాల ఆవిష్కరణ




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను టీయుసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి, శ్రామిక భవన్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ వచ్చేనెల 21, 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీయుసీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. మహాసభలకు టీయుసీఐ జాతీయ నేతలు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వివిధ జిల్లాల ప్రతినిధులు జిల్లాలోని కార్మికులు హాజరవుతారన్నారు. మహాసభల్లో కార్మిక హక్కులు, సమస్యలు, గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుం దన్నారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు ప్రజాస్వామ్యవా దులు, వ్యాపార వర్గాలు ఆర్థిక సహకారం అందించి, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, విఠల్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పలు పరామర్శలు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**




నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్వ గంగాధర్(గంగా రెడ్డి ) ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి కోర్వ గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు సాయన్న తల్లి భూలక్ష్మి ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సాయన్న కుటుంబాన్ని పరామర్శిం చడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్, ఎ ఎం సి డైరెక్టర్లు రాజలింగం,బాగా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోర్వ రాజేంద్రప్రసాద్ , మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**- 7 గురి అరెస్ట్ 12,750 రూపాయలు నగదు స్వాదీనం**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**
జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణనగర్ లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 12,750 రూపాయలు, 7 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని పట్టణ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ఆఫ్రొజ్, కమలాకర్, ఖాసీం పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో రెచ్చిపోతున్న ప్రవేట్ ఫైనాన్షియర్లు



**జగిత్యాల (మన వెలుగు) మే 26 :**
జగిత్యాల జిల్లా లో ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి .జగిత్యాల రూరల్ మండలంలోని తాటి పెల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులకు బజాజ్ ఫైనాన్స్ మరియు క్రెడ్బి కంపెనీలు లోన్ కట్టాలని లోన్లతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులకు ఫోన్ చేసి వేధిస్తున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు బాధితులు..ముక్కు ముఖం తెలియనీ వారికి లక్షల రూపాయలు లోన్లు ఇచ్చి ఆ లోన్లను కట్టాలని ప్రతిరోజు ఫోన్ చేసి వేధిస్తున్నారని మధ్యతరగతి కుటుంబానికి చెందిన మేము బ్రతకడానికి కష్టంగా ఉందని రోజు వారి పనులు చేసుకుని బ్రతికే నిరుపేదలను కొందరు ఫైనాన్స్ ల పేరుతో మోసం చేస్తూ ఉన్నారని..తమకు లోన్ తీసుకున్న వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని అయినా ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు తమను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

## అరుదుగా దొరికే రక్తాన్ని ఓ నెగిటివ్ రక్తం దానం చేసిన సేవ భారత్ సభ్యుడు




**మెట్ పల్లి (మన వెలుగు) మే 26 :**
కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బువ్వ గంగారంకి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ నెగటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనార్ కోసం వెతుకుతూ సేవ భారత్ వ్యవస్థా పకుడు అనిల్ రెడ్డి ఉదయ్ కుమార్ ని సంప్రదించగా సిరికొండ గ్రామానికి చెందిన సేవ భారత్ సభ్యుడు కోడిపెల్లి అనిల్ రెడ్డికి సమాచారం తెలుపగా అనిల్ రెడ్డి వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.కథాలాపూర్ మండలంలోని సేవభారత్ అను స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరం అయిన ఒకరికి ఒకరు సమాచారం అందిస్తూ రక్తదానం చేస్తూ ఉంటారు. అత్యవ సర సమయంలో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసిన కోడిపెల్లి అనిల్ రెడ్డిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది. సేవ భారత్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు అనిల్ రెడ్డి మరి యు సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమా ర్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర వెంకన్న నియామకం

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 26 :**



లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహ బూబాబాద్ మండలం బోడగుట్ట తండ గ్రామపంచాయతీకి చెందిన అజ్మీర వెంకన్నను నియమిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బోడా లక్ష్మణ్ నాయక్, మహబూబా బాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ తెలిపారు. చాలా సంవత్సరాల నుండి అనేక సామాజిక పోరాటాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆయనకు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా అజ్మీర వెంకన్న మాట్లాడుతూ... నా నియామకానికి కృషిచేసిన ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్ కి, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ కి కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల హక్కుల కోసం సంఘం ఇచ్చే ప్రతి బాధ్యతను తూచా తప్పకుండా పాటించి హక్కుల కోసం పోరాడుతానని ఈ సందర్భంగా తెలిపారు.